క్లుప్తంగా

ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి



సూచనలిస్తున్న అధికారులు

సదుం: వినాయకచవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని తహసీల్దారు మారూఫ్ హుస్సేన్, ఎస్‌ఐ షేక్‌షావలీ సూచించారు. తహసీల్దారు కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనల మేరకు నిమజ్జనం చేయాలని సూచించారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే నిర్వాహకులదే పూర్తి బాధ్యత అని హెచ్చరించారు. వీఆర్వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ



వరద బాధితులకు విరాళాలను సేకరిస్తున్న విద్యార్థులు

పలమనేరు: విజయవాడలో ఇక్కట్లు పడుతున్న వరదబాధితులకు సాయంగా తాము సైతం అంటూ స్థానిక సాయి చైతన్య పాఠశాల విద్యార్థులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి దుకాణదారుల నుంచి విరాళాలను సేకరించారు. రూ.1.5లక్షలను సేకరించి ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు డీడీ రూపంలో పంపనున్నట్టు కళాశాల నిర్వాహకులు ఎంవీఆర్ రెడ్డి, ప్రమోద్, కిశోర్ తెలిపారు.

చెక్ పవర్ మాత్రమే తొలగింపు

వి.కోట: వి.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ లక్ష్మమ్మ సర్పంచ్ పదవికి ఏమి డోకా లేదని తాత్కాలికంగా చెక్ పవర్ మాత్రమే రద్దు చేసినట్లు ఎంపీడీఓ మహ్మద్ రఫీ తెలిపారు. ఆయన గురువారం స్థానిక సచివాలయంలో మాట్లాడుతూ, అనివార్య కారణాలతో వి.కోట సర్పంచ్ లక్ష్మీ చెక్ పవర్‌ను తాత్కాలికంగా ఉప సర్పంచ్ అక్మల్‌కు ఇచ్చామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

రాజనాలబండ హుండీ ఆదాయం రూ.4 లక్షలు

చౌడేపల్లె: సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాలబండ ఆలయ హుండీ కానుకలను గురువారం లెక్కించారు. ఈ లెక్కింపులో రూ.4,47,140 ఆదాయం సమకూరినట్లు టీటీడీ ఏఈఓ మునికృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఆదాయం శని, ఆదివారాల్లో తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీల ద్వారా వచ్చిందని చెప్పారు.

హెల్మెట్ తప్పనిసరి



వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ రామ్‌భూపాల్

చౌడేపల్లె: హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపితే జరిమానా విధించనున్నట్లు సీఐ రామ్‌భూపాల్ హెచ్చరించారు. సర్కిల్ కార్యాలయం సమీపంలో గురువారం వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి జరిమానా విధించారు. తొలిసారి పట్టుబడితే జరిమానాతో వదిలేస్తామని మళ్లీ పట్టుబడితే బైక్ సీజ్ చేసి కోర్టుకు తరలిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మైనర్లకు వాహనాలిస్తే వారి తల్లిదండ్రులపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఓవర్‌లోడ్‌తో, సరైన రికార్డులు లేని వాహనదారులకు, సీఐ జరిమానా విధించారు.









గంగవరం: గొర్రెలదొడ్డి పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం, పలమనేరు: లయన్స్ సేవా కేంద్రంలో టీచర్లను సన్మానిస్తున్న అతిథులు, కల్లూరు: జెడ్పీ హైస్కూల్‌లో సన్మానం పొందిన ఉపాధ్యాయులు, గంగవరం: వేప మొక్కలు చూపుతున్న విద్యార్థులు

నవ సమాజ నిర్మాతలు గురువులే

- అన్ని పాఠశాలల్లో ఘనంగా గురుపూజోత్సవం
- ఉపాధ్యాయులకు సత్కారం
- క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం



సదుం: ఉపాధ్యాయులకు సన్మానం

పలమనేరు: నవ సమాజ నిర్మాతలు గురువులేనని పలమనేరు ఎంఈవోలు లీలారాణి, బాలసుందరం తెలిపారు. పట్టణంలోని లయన్స్‌సేవా కేంద్రంలో గురుపూజాదినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్టన్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మంజులారాణి, త్రిలోక్ చంద్‌తోపాటు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మూడు రోజుల క్రితం టీచర్లకు నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన విజేతలను బహుతులను అందజేశారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం లతను పట్టణానికి చెందిన సామాజిక సేవకులు మల్లిక, మోహన్‌లు సన్మానించారు. పట్టణానికి చెందిన మానవహక్కుల సంస్థ నిర్వాహకులు దర్బార్ సుభాన్ గంగవరం హైస్కూల్ హెచ్‌ఎం రూపాదేవితోపాటు అక్కడి టీచర్లను ఈ సందర్భంగా సన్మానించారు.

మహోన్నత వ్యక్తి రాధాకృష్ణన్

బైరెడ్డిపల్లె: ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ఎంఈఓలు వేణుగోపాల్‌రెడ్డి, సుబ్రమణ్యం అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ఘనంగా జరుపుకున్నారు.

బహుమతుల ప్రదానం

రొంపిచెర్ల: స్థానిక తెలుగు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఎంఈఓలు ఇందిర, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాజానికి ఆదర్శం

కుప్పం: ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలని కడా పీడీ వికాస్ మర్మత్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవం నిర్వహించారు. మండలస్థాయిలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఎంపీడీవో సాయిలహరి పాల్గొన్నారు. ద్రవిడ విశ్వవిద్యాలయంలో వైస్ చాన్సలర్ దొరస్వామి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

ఆ బాధ్యత ఉపాధ్యాయులదే

రామకుప్పం: మండల రిసోర్స్ సెంటర్‌లో ఎంఈఓ నారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవంలో కుప్పం ఆర్‌డీఓ శ్రీనివాసరాజు మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులకు మాత్రమే ఉందన్నారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.

గురువులే మార్గ నిర్దేశకులు

సదుం: స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ శ్రీరాములు సర్వేపల్లె రాధాకృష్ణన్‌కు నివాళులర్పించారు. పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజశేఖర్ బాబు, ఎస్‌ఐ షేక్ షావలి, ఎంఈఓ–2 దామోదర, హెచ్‌ఎం శ్రీరాముల నాయక్ పాల్గొన్నారు.

మన రాతలు మార్చేది గురువులే

పుంగనూరు: స్థానిక జెడ్పీహైస్కూల్‌లో హెచ్‌ఎం రుద్రాణి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులర్పించారు. శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రాజశేఖర్, పులిచెర్ల మండలం కల్లూరు జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం శ్రీవాణి, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు.

ఒక మొక్క నాటాలి

గంగవరం: మండలంలోని గొర్రెలదొడ్డి జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం దినేష్‌రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర విద్యార్థులకు వేప మొక్కలను పంపిణీ చేశారు. మన జాతీయ నాయకుల ప్రతి పుట్టిన రోజునాడు ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఎంఈవోలు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితానికి పునాది

చౌడేపల్లె: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయుడే విద్యార్థి జీవితానికి పునాది అని వక్తలు వివరించారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంఈఓలు కేశవ రెడ్డి, తిరుమలమ్మ, ఎంపీడీఓ కృష్ణవేణి, తహసీల్దార్ హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

సర్వేపల్లికి ఘన నివాళి

పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం బాబురెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా వృత్తి చేపట్టి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని కొనియాడారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

శాంతిపురం: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 15 మంది ఉపాధ్యాయులను గురువారం మండల సచివాలయంలో సన్మానించారు. ఉన్నత పాఠశాలల నుంచి జి.రామచంద్ర, డి.వెంకటారమాచారి, కెవిఎస్ పద్మావతి, కెఆర్ వెంకటకుమార్, ఎం రోజ , కె మునస్వామి, పి మునిరెడ్డి, వి చంద్రలేఖ కె త్రిలోక సుందర్‌రెడ్డి, జి లోకేష్, ప్రాథమిక పాఠశాలల నుంచి శ్రీనివాసులు, జి గోవిందప్ప, బి ఆనంద్, సి భీమయ్య, ధనలక్ష్మి సన్మానం పొందారు. ఎంపీడీవో ప్రేమ్‌రాజ్‌కుమార్, తహసీల్దార్ శివయ్య, ఎంఈవోలు చంద్రశేఖర్, వెంకటయ్య పాల్గొన్నారు. కూతేగొనిపల్లి వద్ద ఉన్న శ్రీ పరమహంసయోగానంద పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు.









గురువులను సన్మానిస్తున్న మానవ హక్కుల సంస్థ ప్రతినిధులు, రామకుప్పం: మాట్లాడుతున్న ఆర్‌డీఓ శ్రీనివాసరాజు, కుప్పం: మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవం, పుంగనూరు: జెడ్పీహైస్కూల్లో సర్వేపల్లికి నివాళులర్పిస్తున్న రుద్రాణి

రక్తదాన శిబిరానికి మంచి స్పందన



ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు వారిని అభినందిస్తున్న నిర్వాహకులు

పలమనేరు: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో స్థానిక మదర్‌థెరీసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్‌కు చెందిన 50 మంది ఇందులో రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు, చైర్మన్ సునీల్, ఆస్పత్రి సూపరిండెంటెంట్ డా.మమతా రాణి అభినందించారు. దీనికి పట్టణానికి చెందిన సుధీర్ భోజన సౌకర్యాలను కల్పించారు. ఇందులో కళాశాల ప్రిన్సిపల్ డా.లక్ష్మీకాంత్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ కిశోర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేగంగా ఆలయ జీర్ణోద్ధరణ పనులు

- 1.95 కోట్ల వ్యయంతో నిర్మాణం
- రెండేళ్లలో పూర్తి కానున్న పనులు
- పనులను పర్యవేక్షిస్తున్న ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు



ముమ్మరంగా సాగుతున్న ధర్మరాజుల ఆలయ జీర్ణోద్ధరణ పనులు

కుప్పంరూరల్: మండలంలో ఎంతో ప్రసిద్ధి చెందిన పెద్దబంగారునత్తం వద్ద ఉన్న ధర్మరాజుల ఆలయం జీర్ణోద్ధరణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఇది వరకు ఉన్న పురాతన ఆలయాన్ని గత సంవత్సరం తొలగించారు. అప్పటినుంచి కొత్త ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. 25 గ్రామాలకు చెందిన భక్తులకు ఆరాధ్య దైవంగా ఉన్న ఆలయ పనులను 12 మంది కమిటీ సభ్యుల పర్యవేక్షణలో వేగంగా సాగుతోంది.

భారీగా విరాళాలు

కుప్పంలో అధిక సంఖ్యలో ఉన్న వన్నికుల క్షత్రియ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దబంగారునత్తం ధర్మరాజుల ఆలయ జీర్ణోద్ధరణ పనులు వేగంగా సాగుతోంది. గత సంవత్సరం పురాతన ఆలయాన్ని కూల్చి, నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అప్పటి వరకు ఉన్న కమిటీని రద్దు చేసి నిపుణులైన 12 మంది సభ్యులను కమిటీగా ఎన్నుకున్నారు. కమిటీ విరాళాలు సేకరిస్తూ, పనులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే రాతి నిర్మాణంలో చేపట్టే ఆలయానికి నిర్మాణ ఖర్చు కోటి 95 లక్షల రూపాయలతో కాంట్రాక్టరుకు ఒప్పించింది. సదరు కాంట్రాక్టరు మండల పరిధిలోని నూలుకుంటకు చెందిన వ్యక్తి కావడంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆంధ్ర ప్రాంత వాసులే కాకుండా తమిళనాడు, కర్ణాటకలోని ధర్మరాజుల ఆలయ భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. ఆలయం పూర్తి చేయడానికి 3 నుంచి 4 కోట్ల రూపాయలు అవసరం ఉండడంతో ఆలయ కమిటీ నిధుల సేకరణలో నిమగ్నమైంది. మరో రెండేళ్లలో ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు కమిటీ ప్రయత్నిస్తోంది.

శోభ మృతి బాధాకరం



శోభ(ఫైల్)

చౌడేపల్లె: సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి సతీమణి శోభ (45) మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడంతో సమాచారం తెలుసుకొన్న పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డితో సంతాపం తెలిపారు. పందిళ్లపల్లె పంచాయతీ ముదిరెడ్డిపల్లెలో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు.

బోయకొండ బాధితులకు న్యాయం చేయాలి



ఈవోకు వినతిపత్రం అందజేస్తున్న గంగరాజు

చౌడేపల్లె: బోయకొండలో ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారంతోపాటు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఆయన గురువారం బాధితులతో కలిసి బోయకొండ ఈఓ ఏకాంబరం, తహసీల్దార్ హనుమంతునాయక్‌కు వినతిపత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ బాధితులకు స్థలం కేటాయించడంతోపాటు నష్టపోయిన వారికి ఆర్థికంగా చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్‌రాజు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి డాక్టర్ చంద్ర ఉన్నారు.

అమ్మవారి సేవలో జెడ్పీ చైర్మన్



ప్రత్యేక పూజల్లో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: ఆయి మాతాజీ జయంతిని పురస్కరించుకుని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టణ సమీపంలోని దొడ్డిపల్లె వద్ద వెలసిన ఆయి మాతాజీ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మార్వాడీల ఆహ్వానం మేరకు జెడ్పీ చైర్మన్ హాజరై అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. సిర్వి సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

రైతులకు ఉలవల పంపిణీ



ఉలవలను పంపిణీ చేస్తున్న అధికారులు

పలమనేరు: మండలంలోని రైతులకు ఉలవ విత్తనాల పంపిణీ కార్యక్రమం స్థానిక ఏవో కార్యాలయం వద్ద గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో సంధ్య మాట్లాడుతూ కిలో ఉలవల ధర రూ.87 ఉండగా రాయితీపై రూ.17.40కే రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో రైతుకు పది కిలోల విత్తనాలను అందిస్తామని తెలిపారు.


రైతులకు రాయితీలతో ఉలవ విత్తనాలు

గుడుపల్లె: రైతులకు ఉలవ విత్తనాలను రాయితీలకు వ్యవసాయశాఖ అధికారి నాగరాజు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో గురువారం విత్తనాల పంపిణీని ప్రారంభించారు. మండలంలోని 18 రైతు సేవా కేంద్రాలకు 390 క్వింటాళ్ల విత్తనాలు వచ్చినట్లు చెప్పారు. రైతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని బయోమెట్రిక్ ద్వారా ఉలవ విత్తనాలను పొందాలన్నారు. నాయకులు బాబునాయుడు, హేమాంబరగౌడు పాల్గొన్నారు.

ఉలవల పంపిణీ ప్రారంభం

సదుం: మండలంలో రాయితీ ఉలవల విత్తన పంపిణీని వ్యవసాయశాఖ అధికారులు గురువారం ప్రారంభించారు. కలకటవారిపల్లె ఆర్‌బీకేలో జరిగిన కార్యక్రమంలో ఏఓ హరిప్రసాద్ పాల్గొన్నారు. మండలానికి 102 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయని చెప్పారు. వేరుశనగ సాగు చేయని రైతులు ఉలవపంట వేసుకోవాలని సూచించారు.

తాళిబొట్టు మెట్టెల విరాళం



వరుడి కుటుంబ సభ్యులకు తాళిబొట్టు అందజేస్తున్న దాతలు

చౌడేపల్లె: పేదింటి యువకుడి వివాహానికి తాళిబొట్టు, మెట్టెలు, నూతన దంపతులిద్దరికీ దుస్తులు విరాళమిచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్న సంఘటన మండలంలోని ఎస్ అగ్రహారంలో గురువారం చోటుచేసుకొంది. గ్రామానికి చెందిన ఆనందాచార్యులు, చాముండేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో పృథ్వీ గ్యాస్ట్రో లివర్ అండ్ ఎమర్జెన్సీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి మదనపల్లెకు చెందిన డాక్టర్ పృథ్వీ చేతుల మీదుగా నూతన వరుడికి అందజేశారు. ఈ నెల 6వ తేదీ శుక్రవారం పెద్దపంజాణి మండలం పాత వీరప్పల్లెకు చెందిన హనుమంతు కుమారుడు సుబ్రమణ్యంకు కీలపట్లకు చెందిన నీలమ్మకు వివాహం జరగనుంది. ఈ మేరకు బొట్టు, మెట్టు, దుస్తులు అందించారు. ఆనందాచార్యులు ఏటా పేదల వివాహానికి తనవంతు సాయం చేస్తున్నారు. ఇప్పటి వరకు వంద జంటలకు ఇలా తాళిబొట్టు విరాళమిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో ఉత్తమ గురువులుగా ఎంపికైన వారికి అవార్డులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, నగర మేయర్ అముద, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు ఈ ఉత్తమ అవార్డులు అందజేశారు.



పుంగనూరు నియోజకవర్గం: రాజేష్, పుంగనూరు

పలమనేరు నియోజకవర్గంలో ఉత్తమ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు



బాలచైతన్య వి.కోట, రమణారావ్, బైరెడ్డిపల్లి, నారాయణ, రఘుపతి, పెద్దపంజాణి, మంజులరాణి, పలమనేరు



జాఫర్, రొంపిచెర్ల, రమ, పుంగనూరు



చలపతి, వి.కోట, వెంకటరామయ్య, పలమనేరు, లక్ష్మీపతి, వి.కోట, సిద్ధారెడ్డి, శాంతిపురం

కుప్పం నియోజకవర్గం: వెంకట నాగేశ్వర్, శేఖర్, లోకేష్ కుప్పం



త్రిలోక్ చందు, పలమనేరు, హేమలత, వి.కోట, నారాయణ, పలమనేరు, సునంద, వి.కోట

ప్రభురామ్, జానకి, రామకుప్పం, కేశవులు, కుప్పం